بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hadhrat Khalifatul Masih V 13.07.2018 (Telugu)**

## ఆహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గొప్ప బద్రి అనుచరులైన అబూ ఉసైద్ మాలిక్ బిన్ రబీఅ సాయిది, అబ్దుల్లాహ్ బిన్ అబ్దుల్ అసద్ అబూసల్మా గురించి విశ్వాసభరిత ప్రస్తావన

**హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 13.07.2018 తేదీన - మస్జిద్ మస్జిద్ బైతుల్ ఫుతూహ్-లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము**

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి. అనుచరుల ప్రస్తావనలో భాగంగా నేడు నేను ఇద్దరి గురించి ప్రస్తావింతును. వారిలో ఒకరు హజ్రత్ అబూ ఉసైద్ బిన్ మాలిక్ బిన్ రబీఅ. హజ్రత్ మాలిక్ బిన్ రబీఅ వాస్తవానికి ఉర్ఫ్ అబూ ఉసైద్ తో ప్రసిద్ధి చెందిరి. వారు ఖజ్రజ్‌లోని బనూ సాద్ వర్గమునకు చెంది యుండిరి. హజ్రత్ అబూ ఉసైద్ మాలిక్ బిన్ రబీఅ ఎత్తు చాలా తక్కువుండెను. తల, గడ్డం వెంట్రుకలు తెల్లబడిపోయెను. వృద్ధాప్యములో చూపు కోల్పోయిరి. హి॥ 60వ సం॥లో హజ్రత్ ముఆవియా కాలములో 75 సం॥ల వయసులో మృతి చెందిరి. బద్రి అనుచరులలో అందరి కంటే చివరిగా మృతి చెందిరి. హజ్రత్ అబూ ఉసైద్ బదర్, ఉహద్, ఖందఖ్‌తో పాటు ఆ తరువాత జరిగిన యుద్ధములలో నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి. మక్కా విజయము సందర్భమున వారి వద్ద బనూ సాద్ వర్గపు పతాకముండెను. హజ్రత్ సహల్ బిన్ సాద్ ఇట్లు తెలిపిరి. హజ్రత్ అబూ ఉసైద్ బిన్ సాయిది తన వివాహమునకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఆహ్వానించెను. ఆ రోజు వారి భార్య వధువు అయినను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు సేవలు చేయుచుండిరి. అతి సాధారణంగా వివాహము జరుగుచుండెను. వివాహ విందులో వధువు కూడ భోజనము వండి వడించుచుండెను.

హజ్రత్ సహల్ ఇట్లు ఉల్లేఖించిరి. హజ్రత్ అబూ ఉసైద్ రజియల్లాహు అన్హునకు వారి కుమారుడు మున్జిర్ బిన్ అబీ ఉసైద్ జన్మించిరి. వారిని నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు తీసుకొచ్చిరి. వారు సల్లం ఆ బాలున్ని తమ తొంటిపై కూర్చొనబెట్టిరి. ఇంతలో నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం మరో పనిలో నిమగ్నమైరి. కనుక మున్జిర్‌ను వారి తొంటిపై నుండి తీసుకొనిరి. ఆ పని ముగియగానే బాలుడెక్కడ అని వారడిగిరి. ఓ అల్లాహ్ ప్రవక్త మేము అతన్ని ఇంటికి పంపించినామని హజ్రత్ అబూ ఉసైద్ సమాధానమిచ్చిరి. అతనికి ఏ పేరు పెట్టినారని వారడిగిరి. ఫలానా పేరు పెట్టినామని అబూ ఉసైద్ తెలిపిరి. కాదు అతని పేరు మున్జిర్ అని వారు చెప్పిరి.

హజ్రత్ సులేమాన్ బిన్ యసార్ ఇట్లు ఉల్లేఖించిరి. హజ్రత్ ఉస్మాన్ అమరులు కాక ముందు హజ్రత్ అబూ ఉసైద్ చూపు కోల్పోయిరి. వారిట్లనేవారు. నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర జీవితములో అల్లాహ్ తఆలా నాకు చూపు ప్రసాదించినందుకు నేను అప్పటి శుభములన్నిటిని తిలకించినాను. ప్రజలను అల్లాహ్ తఆలా పరీక్షించదలచినప్పుడు నా చూపు పోయెను. తద్వారా నేను వారి దుష్టత్వములను చూడలేక పోయాను. కనుక నేను అల్లాహ్ తఆలాకు కృతజ్ఞతలు తెలుపుచున్నాను.

మర్వాన్ బిన్ అల్‌హకమ్ హజ్రత్ అబూ ఉసైద్ సాయిదీని దానములు వసూలు చేసి పంచిపెట్టుటకు నియమించేవారు. హజ్రత్ అబూ ఉసైద్ ఒక సారి దానముల ధనమును పంచిపెట్టుటకు వచ్చిరి. తమ వద్ద నున్న సామాగ్రిని మొత్తం పంచి వెళ్లిపోయిరి. ఇంటికి వెళ్లి నిద్రకు ఉపక్రమించిరి. స్వప్నములో ఒక సర్పము వారి మెడను చుట్టినట్లు చూచిరి. వారు భయపడి నిద్ర లేచి పంచి పెట్టుటకు నాకివ్వబడిన ధనములోని ఏదైనా వస్తువు మిగిలినదా అని అడిగిరి. ఏమి లేదని భార్య తెలిపెను. అటులైనచో సర్పము నా మెడను ఎందుకు చుట్టెనో, చూడు ఏదైనా వుండి వుండవచ్చునని హజ్రత్ అబూ ఉసైద్ అనిరి. మంచిగా చూడగా ఒంటెను కట్టివేయు తాడొకటి వున్నదని భార్య తెలిపెను. అనంతరం ఆ తాడును కూడ హజ్రత్ అబూ ఉసైద్ పంచి పెట్టిరి. హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఆయా అనుచరులను ధర్మపు ఉత్తమ ప్రమాణాలలో వుంచి న్యాసములో కూడ గొప్ప ప్రమాణాలకు చేర్చాలని అల్లాహ్ తఆలా ఆశించెను. అందుకే స్వప్నములో వారికి మార్గదర్శనము చేసేవాడు.

అన్సార్ గురించి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రస్తావించిన విశిష్టతలను చెప్పాలని ఒక సారి కొందరు నవయువకులు హజ్రత్ అబూ ఉసైద్‌ను కోరిరి. వారిట్లనిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లన్నట్లు నేను విన్నానని వారు తెలిపిరి. అన్సార్‌లోని వర్గములన్నిటిలో బనూ నజ్జార్ వ్యక్తులు చాలా మంచివారు. అనంతరం బనూ అబ్దుల్ అష్‌అల్, అనంతరం బనూ హారిజ్ బిన్ ఖజ్రజ్ అనంతరం బనూ సాయిదహ్ అనంతరం ఇతర అన్సారి వ్యక్తులందరు మంచివారే.

మరో అనుచరుడు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబ్దుల్ అసద్. వారి పేరు అబ్దుల్లాహ్ కాగా, ఉర్ఫ్ అబూసల్మా. బర్ర బిన్తె అబ్దుల్ ముత్తలిబ్ వారి తల్లి. నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం అత్తమ్మ కుమారులు వీరు. వారు సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ హంజ ఇద్దరు స్థన్య సోదరులు. వారు అబూలహబ్ బానిస సౌబియహ్ పాలు త్రాగిరి. హజ్రత్ ఉమ్ముల్ ముమినీన్ ఉమ్మె సల్మ మొదట వీరి భార్యగా వుండిరి. వారు మృతి చెందిన తరువాత వారి వితంతువైన ఉమ్మె సల్మాను ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వివాహమాడిరి. ఇబ్నె ఇస్‌హాఖ్ కథనము ప్రకారము అబూసల్మా పది మంది తరువాత ఇస్లాంలో చేరిరి. అనగా ఆరంభ ముస్లిములలో వారొకరు. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఆబ్దుల్ అసద్ తమ భార్య హజ్రత్ ఉమ్మె సల్మా వెంట మొదట ఎబిసీనియా వైపు వసలవెళ్లిరి. ఎబిసీనియా నుండి తిరిగి వచ్చిన తరువాత మదీనా వలస వెళ్లిరి. ముస్లిములకు బాధలు అధికమైనప్పుడు వీలున్న వారందరు ఎబిసీనియా వైపు వలస పోగలరని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపిరి. కనుక నబ్వీ 5వ సం॥ పదకొండు పురుషులు నలుగురు స్త్రీలు ఎబిసీనియా వైపు వలస పోయిరి. వీరిలో ప్రముఖుల పేర్లు ఇట్లు గలవు. ఉస్మాన్ బిన్ ఆఫ్ఫాన్, వారి సతీమణి రుఖయ్య బిన్తె రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం. అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్, సుబైఅ బనిల్ అవ్వామ్, అబూహుజైఫ బిన్ అత్బ, ఉస్మాన్ బిన్ మజ్ఊన్, ముస్అబ్ బిన్ ఉమైర్, అబూసల్మ బిన్ అబ్దుల్ అసద్ వారి సతీమణి హజ్రత్ ఉమ్మె సల్మా.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఆరంభములో ప్రస్థానము చేసినవారిలో అధికులు ఖురైష్‌లోని బలమైన వర్గములకు చెందినవారుండడం బలహీనులు తక్కువుండడం ఆశ్చర్యకరమైన విషయము. దీనిచే రెండు విషయములు తెలియుచున్నవి. బలమైన వర్గములకు చెందిన వారు కూడ ఖురైష్ హింసలకు గురయ్యేవారు. బలహీనులు అనగా బానిసలు మొదలగు వారు ప్రస్థానము చేయు స్థోమత కలిగి లేకుండిరి. మక్కా ఖురైష్‌లకు ప్రస్థానము గురించి తెలియగా ఈ వేట మా చేతులు జారి పోవుచున్నదని చాలా ఆగ్రహానికి గురైరి. ఎబిసీనియా చేరుకున్న ముస్లిములకు చాలా శాంతియుత జీవితము లభించినది. ఏదో ఒక రకంగా ఖురైష్ హింసల నుండి మోక్షము లభించెను.

ఇబ్నె ఇస్‌హాఖ్ ఇట్లనిరి. హజ్రత్ అబూసల్మ ఎబిసీనియా నుండి తిరిగి వచ్చిన తరువాత హజ్రత్ అబూతాలిబ్‌తో ఆశ్రయము అడిగిరి. అప్పుడు బనూ మఖ్జూమ్‌లోని కొందరు అబూతాలిబ్ వద్దకు వెళ్ళి మీరు మీ సోదరుని కుమారుడైన ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను తమ ఆశ్రయములోనే వుంచుకున్నారు. కాని మా సోదరుడు అబూసల్మకు ఎందుకు ఆశ్రయమిచ్చిరి. అబూతాలిబ్ ఇట్లనిరి. అతడు నా సోదరుని కుమారుడు. నా సోదరుని కుమారునికి ఆశ్రయమివ్వనిచో సోదరి కుమారునికి కూడ ఆశ్రయమిచ్చేవాడిని కాదు.

ఇబ్నె ఇస్‌హాఖ్ ఉమ్ముల్ ముమినీన్ హజ్రత్ ఉమ్మె సల్మాతో ఇట్లు తెలిపిరి. నా భర్త హజ్రత్ అబూసల్మ మదీనా వెళ్లుటకు సంకల్పించినప్పుడు తన ఒంటెను సిద్ధము చేసుకొనిరి. నన్ను, నా వద్ద నున్న నా కుమారుడైన సల్మాను ఒంటెపై కూర్చొనబెట్టి, ప్రయాణం మొదలు పెట్టిరి. ముందుకు వెళ్ళిన తరువాత బనూ మఖ్జూమ్‌లోని కొందరు వ్యక్తులు మమ్ములను అడ్డగించిరి. ఉమ్మె సల్మా మా కుమార్తె మేము ఆమెను నీతో వెళ్లనివ్వము. హజ్రత్ ఉమ్మె సల్మ ఇట్లనిరి. వారు నాతో నా భర్తను లాక్కొనిరి. హజ్రత్ ఉమ్మె సల్మా వర్గము బనూ అబ్దుల్ అసద్ ఈ విషయము వలన చాలా ఆగ్రహానికి లోనైరి. ఈ కుమారుడు అబూసల్మా కుమారుడు. ఇతన్ని మేము మీ వద్ద వదలము. వారు నా కుమారున్ని తీసుకొనిపోయిరి. అమ్మాయిని ఆమె వర్గము వారు తీసుకొనిరి. కుమారున్ని భర్త వర్గము వారు తీసుకొనిరి. నేను ఒంటరిగా మిగిలిపోతిని. ఒక సం॥ వరకు నేను ఈ బాధను అనుభవించినాను. ప్రతి రోజు అబ్త ప్రాంతమునకు వెళ్ళి రోధించేదానిని. ఒక రోజు నా చిన్నాన కుమారులలో ఒకడు నన్ను అక్కడ రోధించుచుండగా చూచెను. అతను నాపై కరుణించి నా జాతి బనూ ముఘీరహ్‌తో మీరు ఆ అమాయక మహిళను

ఎందుకు బాధ పెట్టుచున్నారు. ఆమెను తన భర్త, కుమారునితో విడదీసినారని అనెను. అనంతరం నీవు నీ భర్త వద్దకు వెళ్లిపో అని వారు నాతో అనిరి. అనంతరం నా కుమారున్ని బనీ అబ్దుల్ అసద్ తిరిగి ఇచ్చి వేసిరి. కనుక నేను నా ఒంటెను సిద్ధము చేసుకొని, నా కుమారున్ని వెంటబెట్టుకొని మదీనాకు బయలు దేరగా నాకు ఎవరు తోడు లేకుండిరి. నేను తన్ఈమ్ ప్రాంతమునకు చేరుకోగా అక్కడ నాకు హజ్రత్ ఉస్మాన్ బిన్ అబి తల్హా తారసపడిరి. వారప్పుడు ఇంకా ఇస్లాంలో చేరలేదు. వారు హిజ్రి 6వ సం॥ ఇస్లాంను స్వీకరించిరి. ఓ సల్మా ఎక్కడికి పోవుచున్నావని నన్ను అడిగిరి. నేను నా భర్త వద్దకు వెళ్లుచున్నానని చెప్పితిని. నీకు తోడుగా ఎవరున్నారని హజ్రత్ ఉస్మాన్ అడిగిరి. అల్లాహ్ ప్రమాణము! నాకు తోడు ఎవరు లేరు, కేవలం నా ఈ కుమారుడు, నా అల్లాహ్ నాకు తోడుగా వున్నారని నేను చెప్పితిని. అల్లాహ్ ప్రమాణము ఇలా ఒంటరిగా నిన్ను నేను పోనివ్వను. నేను నీ వెంట వెళ్లుతాను. అనంతరం వారు నా ఒంటె ముకుతాడు పట్టుకొనిరి. అల్లాహ్ ప్రమాణము! అరబ్బులలో ఇంత మర్యాదస్తున్ని మరెవరిని నేను చూడలేదు. బయలు దేరే సమయము వచ్చినప్పుడు వారు ఒంటెను సిద్ధము చేసేవారు. అనంతరం నేను ఒంటెపై కూర్చొనేదాన్ని. వారు ముకుతాడు పట్టుకొని నడిచేవారు. ఈ స్థితిలోనే మేము మదీనా చేరుకున్నాము. హిజ్రి రెండవ సం॥ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అషీరా యుద్ధమునకు వెళ్లినప్పుడు అబూసల్మాను అమీర్‌గా మదీనాలో నియమించిరి.

సీరత్ ఖతమున్నబియ్యీన్‌లో ఇట్లు వ్రాయబడెను. అసద్ వర్గపు నాయకుడు తలీహ బిన్ ఖువైలద్, అతని సోదరుడు సల్మా బిన్ ఖువైలద్ తమ ప్రాంత ప్రజలను ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు విరుద్ధముగా యుద్ధము చేయుటకు ప్రేరేపించుచున్నాడని హిజ్రి 4 సం॥ ముహర్రమ్ నెలలో అకస్మాత్తుగా వార్త అందెను. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తక్షణమే 150 మంది అనుచరులతో కూడిన ఒక చురుకైన సైన్యమును తయారు చేసి అబూసల్మా బిన్ అబ్దుల్‌ను సైన్యాధికారిగా నియమించి ఇట్లు ఆదేశించిరి. బనూ అసద్ తమ శత్రుత్వమునకు కార్యరూపం దాల్చకముందే మీరు వారిని చెల్లాచెదురు చేయండి. కనుక అబూసల్మా ఖతన్ ప్రాంతములో వారిని అడ్డగించిరి. కాని ఎటువంటి యుద్ధము సంభవించలేదు. అందుకే అబూసల్మ అక్కడ కొన్ని రోజులుండి మదీనా తిరిగి వచ్చిరి. ఈ ప్రయాణములో అధికంగా కష్టపడినందున ఉహద్‌లో ఏర్పడిన అబూసల్మా గాయము తిరగబడెను. అది బాహ్యముగా మంచిగైనను మరల అధికమయ్యెను. ఎంత చికిత్స చేసినా అది మరింత చెడిపోయినది. తుదకు అదే గాయము వలన ఈ విశ్వసనీయుడైన ప్రారంభ అనుచరుడు, ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్థన్య సోదరుడు కూడ మృతి చెందెను. మదీనాలో వారు సమాధి చేయబడిరి. ఒక కథనము ప్రకారము హజ్రత్ అబూసల్మా మరణము సమీపించినప్పుడు నా కుటుంబములో గొప్ప వ్యక్తిని ఉత్తరాధికారిగా నియమించమని దుఆ చేసిరి. వారి ఈ దుఆ ఆమోదించబడెను. ఎందుకనగా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఉమ్మె సల్మాను వివాహమాడిరి.

ఉమ్మె సల్మా చాలా గొప్ప స్థాయి కలిగిన పవిత్రురాలు, అతి వివేకి, తెలివిమంతురాలు. విశ్వసనీయత, విశ్వాసములో కూడ చాలా గొప్ప స్థాయికి చేరుకొనిరి. హజ్రత్ ఉమ్మె సల్మా విద్యావంతురాలు. ముస్లిం మహిళల విద్యా, శిక్షణలో వారు ప్రత్యేకంగా పాలుపంచుకొనిరి. హదీస్ పుస్తకములలో వారిచే చాలా హదీసులు, కథనములు ప్రస్తావించబడినవి. ఈ విధముగా చూచినచో సతీమణులలో వారు రెండవ స్థానము, అనుచరలలో 12వ స్థానము కలిగివుండిరి. ఆయా అనుచరులకు గొప్ప స్థాయి అంతస్థులు అందించుగాక! వారి సత్కార్యములను అనుసరించు అనుగ్రహము మనకు కూడ ప్రసాదించుగాక!

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఇప్పుడు నేను ముగ్గురు మృతుల గురించి తెలుపుతాను. వారి అంత్యక్రియ ప్రార్థన కూడ చదివిస్తాను. వారిలో మొదటి వ్యక్తి రాజా నసీర్ అహ్మద్ నాసిర్ గారు. వీరు జీవిత సమర్పితులు, మురబ్బీగా వుండిరి. గతములో నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్ మర్కజియ్యాహ్‌గా విధులు నిర్వహించిరి. 6 జూలై తేదీన ఉదయం 11 గం॥లకు 80 సం॥ల వయసులో తాహిర్ హార్ట్ అన్సిటిట్యూట్‌లో మృతి చెందిరి. اناللهوانااليهراجعون- 7 మే 1938 తేదీన భేర జిల్లా సర్గోధలో జన్మించిరి. 1958 లో జీవితమును సమర్పించిరి. జామిఅ పూర్తి చేసిన తరువాత 47 సం॥లు జమాఅత్‌నకు సేవలందించిరి. పాకిస్తాన్‌లో వివిధ ప్రాంతములలో మురబ్బీగా సేవలందించిరి.

2012 సం॥లో విరమణ పొందిరి. పవిత్ర ఖుర్ఆన్ పఠణము వారికి చాలా ఇష్టముండెను. ఎన్నడు అన్యారాధనకు పాల్పడకూడదు, ఖిలాఫత్‌తో సంబంధము కలిగి వుండాలని తమ సంతానమును సదా ఆదేశించేవారు. వారు కూడ స్వయముగా తమ జీవితమును వీటిని పాటించుచు గడిపిరి. అల్లాహ్ తఆలా వారిని కరుణించుగాక! వారి సత్కార్యములు, విశిష్టతలను వారి సంతానము కొనసాగించుగాక!

రెండవ జనాజ గౌ॥ ముబీన్ అహ్మద్ గారిది, మూడవ జనాజ గౌ॥ ముహమ్మద్ జఫ్రుల్లాహ్ వల్దు లియాఖత్ అలీ గారిది. 7 జూలై 2018 తేదీన మధ్యాహ్నం సుమారు మూడు గం॥లకు కరాచిలోని వీటాచౌక్ చౌరంగీ ఇండస్ట్రియల్ ప్రాంతములో దోపిడీదారులు ఫైరింగ్ చేసి ముగ్గరు అహ్మదీ యువకులు ముబీన్ అహ్మద్ గారు తండ్రి మహ్‌బూబ్ అహ్మద్ గారు, జఫ్రుల్లాహ్ గారు, నస్రుల్లాహ్ గారిని గాయపరిచిరి. అనంతరం ముబీన్ అహ్మద్ గారు, జఫ్రుల్లాహ్ గారు అమరులైరి. اناللهواناالیہراجعون۔

ఈ సంఘటనలో గాయపడిన హాఫిజ్ నస్రుల్లాహ్ గారికి శస్త్ర చికిత్స జరిగినది. ఆసుపత్రిలో చికిత్స పొందుచున్నారు. అల్లాహ్ తఆలా వారికి తక్షణమే సంపూర్ణ స్వస్థత కల్పించుగాక! అల్లాహ్ తఆలా మృతుల అంతస్థులను పెంచుగాక! సంబధీకులకు సహనము, ధైర్యము ప్రసాదించుగాక! (ఆమీన్)

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

To,

..................................................................

..................................................................

..................................................................